జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
## కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల -పెద్దపల్లి
శుక్రవారం 25-4-2025 పేజీలు : 6




### సమస్య వస్తే పరిష్కారం దిశగా ఆలోచించాలి
## తప్ప మానసిక వేదనకు గురి కాకూడదు

పోలీస్ సిబ్బంది,అధికారులకు వ్యక్తిగత, మానసిక, శాఖపరమైన సమస్య వుంటే నాకు తెలియజేయండి

మానసిక ఒత్తిడిని ఎదుర్కొనే నైపుణ్యాలపై పోలీసులకు అవగాహన శిబిరం

జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మిగతా 5లో...



## సంస్థాగత నిర్మాణంపై
# కాంగ్రెస్ దృష్టి

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు అధిష్టానం చర్యలు చేపట్టింది. రాష్ట్రంలో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలును ప్రజల్లోకి బలంగా తీసుకవెళ్ళాలని భావిస్తోంది. జూన్, జూలై మాసాల్లో జరగనున్న స్థానిక సంస్థల ఎన్ని కలకు పార్టీని గుజరాత్ మోడల్‌లో సంస్థాగతంగా మరింత బలోపేతం చేసేందుకు అధిష్టానం చర్యలు చేపట్టింది. సంస్థాగత నిర్మాణం బలంగా ఉంటే పార్టీకి డోకా ఉండదని భావిస్తున్న పార్టీ పెద్దలు ఆ దిశగా అడుగులు వేస్తున్నారు. మే 20వ తేదీ నాటికి డీసీసీ అధ్యక్షులు, మే నెలాఖరు వరకు గ్రామ, మండల, బ్లాక్ కాంగ్రెస్ కమిటీల నియామకాలు పూర్తి చేసేందుకు జిల్లాకు ఇద్దరు పీసీసీ అధ్యక్షులను నియమించారు.

మిగతా 6లో...

◆ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు అధిష్టానం చర్యలు ◆ సంస్థాగత నిర్మాణంపై కాంగ్రెస్ దృష్టి

### మాదకద్రవ్యాల నివారణలో యువత భాగస్వాములు కావాలి

జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

6



### భూభారతి చట్టంతో
## భూసమస్యలు పరిష్కారం

- రైతులకు ఉచిత న్యాయ సేవలు
- ఆధార్ తరహాలో భూకమతాలకు భూదార్ సంఖ్య కేటాయింపు
- ఏటా భూ రికార్డుల ఆధునీకరణ- అవగాహన సదస్సుల్లో కలెక్టర్ పమేలా సత్పతి

మిగతా 2లో...



## అంత్యక్రియలకు రామకృష్ణ సేవా సమితి ఆర్థిక సాయం

**చొప్పదండి ,ఏప్రిల్ 24(ప్రజా జ్యోతి):** చొప్పదండి మున్సిపాలిటీలోని రజకవాడలో నివాసం వుంటున్న చీకటి వెంకటి అనే ఒంటరి వృద్ధుడు గురువారం అనారోగ్యంతో మృతి చెందారు.సమీప బంధువులు అంత్యక్రియల కోసం ఆర్థిక సహాయం కొరకు చొప్పదండి రామకృష్ణ సేవాసమితి ని సంప్రదించారు. సమితి సభ్యుడు తాళ్లపెల్లి గంగన్న(108 అంబులెన్స్ ) స్పందించి మృతుని కుటుంబసభ్యులకు అంత్యక్రియల నిమిత్తం రు. 5000 ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పెరుమాళ్ళ గంగయ్య గౌడ్, నిజానపురం చందు, రజక సంఘం సభ్యులు నిజానపురం శంకర్, రామకృష్ణ సేవాసమితి సభ్యులు పాల్గొన్నారు.



## మండల బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా రాజ్ కుమార్

**చొప్పదండి,ఏప్రిల్ 24(ప్రజాజ్యోతి):** చొప్పదండి మండలం కొలిమికుంట గ్రామానికి చెందిన ఎగొల్లపు రాజకుమార్ గౌడ్ ను చొప్పదండి మండల బి సి సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా గా నియమిస్తూ తెలంగాణ రాష్ట్ర బి సి సంఘం జిల్లా అధ్యక్షులు నాగుల కనకయ్య గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా బి సి సంక్షేమం కోసం కృషి చేయాలని సూచించారు. తనను నియమించిన బిసి సంఘం జిల్లా అధ్యక్షులు నాగుల కనకయ్య గౌడ్, జాతీయ అధ్యక్షులు జజుల శ్రీనివాస్ గౌడ్, ఉమ్మడి జిల్లా బి సి సంఘం అధ్యక్షులు ఎన్నం ప్రకాష్ లకు కృతజ్ఞతలు తెలిపారు.



## ఉగ్ర వాదుల దుర్మార్గ చర్యకు నిరసనగా కొవ్వొత్తులతో ర్యాలీ

కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి ఏప్రిల్ 23పాకిస్తాన్ ఉగ్రవాదులు చేస్తున్న దుర్మార్గపు పనులకు నిరసనగా బిజెపి పార్టీ ఆధ్వర్యంలో కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం సమీపంలో బుధవారం రోజున కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించి మృతులకు ఆత్మశాంతి చేకూర్చాలని అన్నారు పాకిస్తాన్ ఉగ్రవాద దాడులను ముక్తకంఠంతో ఖండించాలని సూచించారు ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ కిషన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు మీర్జంపేటమాజీ ఎంపిటిసి గూడెపు జనార్దన్ రెడ్డి మాజీ వైస్ ఎంపీపీ షకీనాపల్లి శంకరాచారి బిజెపి నాయకులు ఎండి రఫిక్ చ ల చంద్రమౌళి ముల్కోజ్ వెంకటేశ్వర్లు కాల్వ రాధాకృష్ణారెడ్డి చిలుముల కుమార్ తనుగుల శ్రీనివాస్ నరేందర్ సింగ్ మర్రి ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఇంటర్ లో తేజస్ జూనియర్ కళాశాల అద్భుత ఫలితాలు

**కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్24,(ప్రజాజ్యోతి):**ఇంటర్మీడియట్ ఫలితాల్లో కరింనగర్ సమీపంలోని కొత్తపల్లి లో గల తేజస్ జూనియర్ కళాశాల విద్యార్థులు అద్భుతమైన ఫలితాలు సాధించారు. ఈ సందర్భంగా అకాడమీ చైర్మన్ సిహెచ్ సతీష్ రావు విద్యార్థులకు పుష్పగుచ్చం అందజేసి అభినందనలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం ఎంపీసీ విభాగంలో ఏ శ్రీదేవి 466(కరీంనగర్), బి రితీష్ యాదవ్ 466(మంచిర్యాల), ఎం వర్షిత్ 365 (హనుమకొండ), ఏ సందీశ్వర్ 464(సంగారెడ్డి), విటల్ 462 (సంగారెడ్డి), సీఈసీ విభాగంలో బి రామ్ చరణ్ 490(సిద్దిపేట), జి రాజేందర్ 483 (మహబూబాబాద్) మార్కులు సాధించారని తెలిపారు. ద్వితీయ సంవత్సరంలో ఎంపీసీలో ఎస్ మారుతి 993(రాజన్న సిరిసిల్ల), బైపీసీలో ఏ పరశురాములు 969(సిద్దిపేట), సీఈసీ విభాగంలో ఎం మనోజ్ కుమార్ 929 (నిర్మల్) మార్కులు సాధించాలని తెలిపారు.ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించారు.



# మేడే స్ఫూర్తితో 4 లేబర్ కోడ్ లు రద్దుకు పోరాటం చేయాలి

**-ఐఎఫ్టీయు పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు నరేష్**

**గోదావరిఖని , ఏప్రిల్ 24 (ప్రజా జ్యోతి):** కార్మిక వర్గానికి వ్యతిరేకంగా ఉన్న 4కోడ్ లను రద్దు చేయాలని కోసం పోరాటం చేయాలని ఐఎఫ్టీయు పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు ఈ.నరేష్ పిలుపునిచ్చారు.గురువారంఆర్జీ1 డివిజన్ ఉదయ నగర్ సివిక్ విభాగంలో క్రియేటివ్ కార్యకర్తల ముఖ్య సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఐఎఫ్టీయు పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు ఈ. నరేష్ మాట్లాడుతూ కార్మికులు పోరాడి సాధించుకున్న 44 చట్టాలను అమలు చేసి దేశంలో ఉన్న 50 కోట్ల మంది కార్మికుల సమస్యలను పరిష్కరించవలసిన బాధ్యతను మోడీ ప్రభుత్వం విస్మరించడం శోచనీయమని విచారం వ్యక్తం చేశారు.మోడీ ప్రభుత్వం కార్పొరేట్ అధిపతులు అంబానీ,ఆదానీ లకుప్రజా సంపదను కట్టబెట్టెందుకే కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను తెచ్చి కార్మిక వర్గానికి మరణశాసనం రాస్తుందని మండిపడ్డారు.రైతన్నను,వ్యవసాయ రంగాన్ని బలిపీఠం ఎక్కిస్తున్న కేంద్రం విధానాలను నిరసించాలని ఆయన పిలుపునిచ్చారు.కేంద్ర ప్రభుత్వ కార్మిక రైతు వ్యతిరేక విధానాలను,అన్యాయాన్ని ప్రశ్నిస్తే కార్మికులను నిర్బంధిస్తుందని విమర్శించారు.కేంద్ర సర్కార్ ఫాసిస్ట్ పాలన కొనసాగిస్తూ ఎమర్జెన్సీని మరిపిస్తోందన్నారు.కాంట్రాక్ట్,ఔట్సోర్సింగ్ కార్మికులందరినీ వెంటనే పర్మినెంట్ చేయాలని,ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మి వేయడం ఆపాలని,సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం వెంటనే అమలు చేయాలని,8గంటల పని విధానాన్ని కొనసాగించాలని,దేశంలోని కార్మికులందరికీ పీఎఫ్,ఈఎస్ఐ చట్టాలను అమలు చేయాలని,స్వేచ్ఛ భారత్ లో అగ్ర భాగాన ఉన్న గ్రామపంచాయతీ, మున్సిపల్ కార్మికులకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక నిధి కేటాయించి,ఉద్యోగాలను,సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులను పర్మనెంట్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.చికాగో అమరవీరుల అమరత్వం స్ఫూర్తితో మేడే సభలు నిర్వహించి,కార్మిక ఉద్యమానికి సమర శంఖం పూరించాలని నరేష్ పిలుపునిచ్చారు.అనంతరం 139వ మే డే పోస్టర్లను విడుదల చేశారు.ఈ పోస్టర్ ఆవిష్కరణలో నాయకులు ఐ.రాజేశం,ఎడ్ల రవికుమార్,దీక్ష కుమారి,రాజేశ్వరి,సాయి,హరి, జే లక్ష్మి,మమత,దుర్గ,సంపత్ పోసమ్మ శేఖర్ పాల్గొన్నారు.



# భూభారతి చట్టంతో భూసమస్యలు పరిష్కారం

**-రైతులకు ఉచిత న్యాయ సేవలు -ఆధార్ తరహాలో భూకమతాలకు భూదార్ సంఖ్య కేటాయింపు**

**-ఏటా భూ రికార్డుల ఆధునీకరణ- అవగాహన సదస్సుల్లో కలెక్టర్ పమేలా సత్పతి**



**కరీంనగర్ బ్యూరో ,ఏప్రిల్ 24, (ప్రజాజ్యోతి):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టంతో గడువులోగా భూ సమస్యలు పరిష్కారం అవుతాయని కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు.గురువారం మానకొండూర్ లోని కేవీఎస్ఆర్ ఫంక్షన్ హాల్,శంకరపట్నంలోని వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ లో భూభారతి చట్టంపై అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సదస్సులకు కలెక్టర్ హాజరై చట్టంతో కలిగే ప్రయోజనాలు వివరించారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి మండలంలో భూభారతి చట్టంపై అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. గతంలో ధరణి చట్టంతో చిన్న సమస్య పరిష్కారం కోసమైనా సివిల్ కోర్టుల చుట్టూ తిరుగుతూ ఇబ్బంది పడే వారన్నారు.కానీ భూభారతి చట్టంలో రెండంచెల అప్పీలు వ్యవస్థ తీసుకొచ్చారని దీంతో చాలావరకు భూ సమస్యలు తహసీల్దార్, ఆర్డీఓ స్థాయిలోనే పరిష్కారం అవుతాయని వివరించారు.నూతన చట్టంలో తప్పుల సవరణకు అవకాశం ఉంటుందని.పేదలకు ఉచిత న్యాయ సేవలు కూడా అందిస్తున్నట్లు పేర్కొన్నారు. మనకు ఆధార్ తరహాలో భూ కమతాలకు భూదార్ సంఖ్య కేటాయించనున్నట్లు వివరించారు.దీంతో భూ ఆక్రమణలకు అడ్డుకట్ట పడుతుందన్నారు. గతంలో రికార్డులు చూసి రిజిస్ట్రేషన్లు చేసేవారని కొత్త చట్టంలో మాత్రం క్షేత్రస్థాయిలో పరిశీలించి,వివరాలు తెలుసుకున్న తరువాతనే రిజిస్ట్రేషన్లు చేస్తారని అన్నారు. భవిష్యత్తులో వివాదాలకు ఆస్కారం లేకుండా పట్టాదారు పాసు పుస్తకాల్లో సమగ్ర వివరాలతో హద్దులను పేర్కొంటూ భూమి పటం (మ్యాపు) పొందుపరుస్తామని వివరించారు.ఈ చట్టం లో నివాస స్థలాలు, గ్రామకంఠం, ఆబాది స్థలాలు, వ్యవసాయేతర భూముల వివరాలను కూడా పొందుపరుస్తున్నట్లు పేర్కొన్నారు.ఎవరైనా మోసపూరితంగా ప్రభుత్వ భూములు, దేవాదాయ శాఖ, ఆబాది భూములు, అసైన్డ్ భూములు పొందితే విచారించి వాటిని రద్దు చేసే అధికారం అధికారులకు ఉంటుందని స్పష్టం చేశారు. తమ భూ సమస్యలు పరిష్కరించాలని అప్పీలు చేసుకున్న రైతులకు క్షేత్రస్థాయిలో విచారణ జరిపి తమ భూములపై పూర్తి హక్కులు కల్పించేలా చర్యలు తీసుకుంటామన్నారు.భారతి చట్టం ప్రవేశం పెట్టడానికి ముందు క్షేత్రస్థాయిలో భూ సమస్యలు పరిష్కరించేందుకు తహసిల్దార్, ఆర్డీవో, అదనపు కలెక్టర్, కలెక్టర్ కు అధికారాలు ఇచ్చారన్నారు. దీంతో గతంలో కలెక్టర్ వద్ద పెండింగ్ లో దరఖాస్తుల సంఖ్య 11వేల నుంచి రెండు వేలకు తగ్గిందన్నారు.అదనపు కలెక్టర్ (రెవిన్యూ) లక్ష్మీ కిరణ్ మాట్లాడుతూ.. ధరణి పోర్టల్ కారణంగా భూ సమస్యలు పెరిగిపోయాయని అన్నారు. అప్పుడు కేవలం భూ సమస్యలను పరిష్కరించే అధికారం కలెక్టర్ కి ఉండేదని.. నూతన చట్టంతో కిందిస్థాయి అధికారులకు కూడా అధికారాలు ఇచ్చారని తెలిపారు.ఏవైనా భూసమస్యలు ఉంటే తహసీల్దార్ కార్యాలయంలో సంప్రదించాలని రైతులకు సూచించారు. సాధ్యమైనంత త్వరగా దరఖాస్తులను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.కరీంనగర్, హుజురాబాద్ ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్ బాబు మాట్లాడుతూ చట్టంలోని వివిధ రకాల సెక్షన్లను వివరించారు. సాదా బైనామా పెండింగ్ దరఖాస్తులపై కోర్టు స్టే విధించడం వల్ల ధరణిలో పరిష్కరించేందుకు అవకాశం లేకపోయిందని.. ప్రస్తుత ఈ కొత్త చట్టంలో పెండింగ్ దరఖాస్తులను పరిశీలించి పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలువురు రైతుల నుంచి సలహాలు సూచనలు స్వీకరించారు.అంతకుముందు కాశ్మీర్ లోని పహల్గామ్ ఉగ్రదాడిలో మృతి చెందిన వారికి సంతాపంగా మౌనం పాటించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్లు, ఎంపీడీవోలు, నాయకులు, వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.



# ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఆయమ్మ కుటుంబానికి 10వేలు అందజేత

### 50కిలోల బియ్యాన్ని అందజేసిన అంగన్వాడి ఉద్యోగులు



**చిగురుమామిడి ఏప్రిల్ 24(ప్రజా జ్యోతి):** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రానికి చెందిన అంగన్వాడి ఫస్ట్ సెంటర్ ఆయమ్మ మీనుగుల ప్రమీల(61) ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబ సభ్యులకు ఐసిడిఎస్ ఆధ్వర్యంలో దహన సంస్కారాల ఖర్చుల నిమిత్తం 10వేల రూపాయలను అందజేసినట్లు ఐసిడిఎస్ సూపర్వైజర్ శ్రీలత తెలిపారు. ఈ సందర్భంగా ప్రమీల మృతికి గల కారణాలను వారి కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకుని ఓదార్చారు. అనంతరం చిగురుమామిడి అంగన్వాడీ టీచర్లు,ఆయాల తరపున 50కేజీల బియ్యాన్ని ఆయమ్మ కుటుంబ సభ్యులకు అందజేసినట్లు పేర్కొన్నారు. ఆయమ్మ ప్రమీల మృతి చాలా బాధాకరమని,గత 25సంవత్సరాలుగా అంగన్వాడి సెంటర్ లో ఆయమ్మగా తన బాధ్యతలను క్రమశిక్షణతో నిర్వహించి ఆదర్శంగా నిలిచారని వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు ధనలక్ష్మి, అనురాధ,సంపూర్ణ,ఇందిరా,పద్మ కనకవ్వలు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాన్ని ఆదుకుంటాం ప్రభుత్వ విప్పు ఆది



**కొనరావుపేట:ఏప్రిల్.24(ప్రజా జ్యోతి):** మండలం లోని వెంకట్రావుపేట గ్రామంలో నీరుపేద కుటుంబానికి చెందిన చిర్రం ప్రశాంత్ అనే యువకుడు ఇటీవలగుండెపోటుతో మరణించగా ఈరోజు శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆదిశ్రీనివాస్ గారు బాధిత కుటుంబాన్ని పరామర్శించి తన ప్రగాఢ సంతాపం వ్యక్తం చేస్తూ ప్రభుత్వపరంగా ఆదుకుంటామని అన్నారు శాసనసభ్యులు ప్రభుత్వ విప్పు ఆది శ్రీనివాసు బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసిన నందుకు గాను స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీసర్పంచ్ నాలుక సత్యం మాజీ ఎంపిటిసి పల్లె మంజుల రవీందర్ రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు బాధిత కుటుంబాన్ని పరామర్శించిన వారిలో మండల అధ్యక్షులు షేక్ ఫిరోజ్ పాషా కిసాన్ సెల్ అధ్యక్షులుజగన్మోహన్ రెడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షులు కచ్చకాయల ఎల్లయ్య వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు తాళ్లపల్లి ప్రభాకర్ డైరెక్టర్లు ప్రభాకర్ రెడ్డిమరియు స్థానిక కాంగ్రెస్ పార్టీనాయకులు తిక్కల సాగర్ పారి పెల్లి శ్రీనివాసరెడ్డి కుమ్మరి మల్లయ్య కుమ్మరి రవి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మరియు గ్రామస్తులు మహిళలు తదితరులుపాల్గొన్నారు.

# ప్రశాంతంగా జరుగుతున్న ఓపెన్ స్కూల్ పరీక్షలు

### - జిల్లా విద్యాశాఖ అధికారి డి మాధవి



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజాజ్యోతి) , ఏప్రిల్- 24:** జిల్లాలో తెలంగాణ ఓపెన్ స్కూల్ ఎస్.ఎస్.సి %డ% ఇంటర్ పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయని జిల్లా విద్యాశాఖ అధికారి డి మాధవి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏప్రిల్ 20 నుంచి ఏప్రిల్ 26 వరకు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12:00 %డ% మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు రెండు సెషన్స్ లలో ఓపెన్ స్కూల్ ఎస్.ఎస్.సి %డ% ఇంటర్ పరీక్షలు జరుగుతున్నాయని , ఎస్.ఎస్.సి కు 1 పరీక్షా కేంద్రం, ఇంటర్మీడియట్ కు 3 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశామని అన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు 4 సెంటర్లను సందర్శించారని తెలిపారు. 10వ తరగతి పరీక్షకు 288 మంది విద్యార్థులు హాజరు కావల్సి ఉండగా 253 మంది విద్యార్థులు హాజరయ్యారని, ఇంటర్ పరీక్షకు 186 మంది విద్యార్థులు హాజరు కావల్సి ఉండగా 157 మంది విద్యార్థులు హాజరయ్యారని పరీక్షలు సజావుగా జరిగాయని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, మాల్ ప్రాక్టీస్ జరగలేదని జిల్లా విద్యాశాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# జాతీయ రహదారి నిర్మాణ పనులు సకాలంలో చేపట్టాలి

### - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

### -జాతీయ రహదారి నిర్మాణం పై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి),ఏప్రిల్ 24:** వరంగల్ మంచిర్యాల జాతీయ రహదారి నిర్మాణ పనులను సకాలంలో చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అధికారులకు సూచించారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ముత్తారం మండలం అడవి శ్రీరాంపూర్ గ్రామంలో జరుగుతున్న జాతీయ రహదారి సి.ఎన్.జి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి మంథని రెవెన్యూ డివిజన్ అధికారి కార్యాలయంలో జాతీయ రహదారి నిర్మాణం పై సమీక్ష నిర్వహించారు. వరంగల్ మంచిర్యాల మధ్య 4 వరుసల గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారి నిర్మాణం పనులు సకాలంలో చేపట్టి పూర్తి చేయాలని అన్నారు. జాతీయ రహదారికి సంబంధించి భూసేకరణ పనులు పూర్తి చేశామని, పెండింగ్ చెల్లింపులు ఎక్కడైనా ఉంటే వెంటనే పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అనంతరం మంథనిలో నూతనంగా 50 పడకల ఆసుపత్రి నిర్మించేందుకు ఎంపిక చేసిన స్థలంలో ఉన్న పాత డీఈ ఇరిగేషన్ కార్యాలయము, ఇతర కార్యాలయాలు, అనువైన చోటికి తరలించే పనులను కలెక్టర్ పరిశీలించారు. ఆసుపత్రి నిర్మాణానికి భూమి త్వరగా అందించాలని అధికారులకు తెలిపారు. పాత డీఈ ఇరిగేషన్ కార్యాలయాన్ని మరో చోటుకి తరలించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట మంథని రెవెన్యూ డివిజన్ అధికారి సురేష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ఖనిలో విధులు బహిష్కరించిన న్యాయవాదులు



**గోదావరిఖని , ఏప్రిల్ 24 (ప్రజాజ్యోతి):** కాశ్మీర్ లోని పహల్గాం లోయలో ఉగ్రమూకల ఊచకోతను గోదావరిఖని బార్ అసోసియేషన్ తీవ్రంగా ఖండించింది. నిరసనగా గురువారం 3మున్సిఫ్ కోర్ట్ లతో పాటు,సీనియర్ సివిల్ జడ్జి కోర్ట్,అదనపు జిల్లా న్యాయస్థానంలో న్యాయ వాదులు విధులు బహిష్కరించారు. అనంతరం మున్సిఫ్ కోర్ట్ కాంప్లెక్స్ నుంచి స్థానిక ప్రధాన చౌరస్తా వరకు నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు న్యాయవాదులు మాట్లాడుతూ ప్రశాంతంగా ఉన్న కాశ్మీర్ లోయ,దేశం లో అశాంతిని నెలకొల్పేందుకు కొన్ని దృష్ట శక్తుల పన్నాగాలను దేశ ప్రజలంతా తిప్పికొట్టాలన్నారు. ఉగ్రవాద దాడుల్లో మృతిచెందిన 27 మంది అమరుల ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు తౌటం సతీష్,ప్రధాన కార్యదర్శి సిరిగ సంజయ్ కుమార్,నాయకులు ఎండి. ఉమర్,ముచ్చుకుర్తి కుమార్,ఎరుకల ప్రదీప్ కుమార్,రాగం శ్రీధర్,పులిపాకరాజ్‌కుమార్,సబా తబస్సుం,పంగ శంకర్,న్యాయవాదులు జాగిరి రాజయ్య,గొర్రె రమేష్,మేడ చక్రపాణి,చందాల శైలజ,అరె మధు,కొసన శ్రీనివాసరావు,రంగు శ్రీనివాస్,శీతకారి చంద్రశేఖర్,రామటెంకి శ్రీనివాస్,జూపాక వెంకటేశ్వర్లు,చెలికల శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ఉగ్రవాదులు హిందువులను టార్గెట్ చేసి దాడి చేయడం హేయమైన చర్య

### మండల బిజెపి అధ్యక్షులు మొగిలి మహేష్



**చొప్పదండి ,ఏప్రిల్ 24 (ప్రజా జ్యోతి):** ఉగ్రవాదులు హిందువులను టార్గెట్ చేసి దాడి చేయడం హేయమైన చర్య అని చొప్పదండి మండల బిజెపి అధ్యక్షులు మొగిలి మహేష్ తీవ్రంగా ఖండించారు. గురువారం ఆయన మాట్లాడుతూ ఉగ్రవాదులను ఎట్టి పరిస్థితుల్లో వదిలేది లేదని అన్నారు. జమ్మూ కాశ్మీర్లోని పహాల్గామ్‌లో ఉగ్రదాడులలో కేవలం హిందువులను మాత్రం టార్గెట్ చేసి చంపడం యావత్ భారతదేశంలో ఉన్న హిందువులను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందన్నారు. సెక్యులరిజం అని అనకుండా ఇప్పటికైనా యావత్ భారత దేశంలో ఉన్న హిందువులమంతా ఏకం కావాలని పిలుపునిచ్చారు. ఉగ్రవాదులను ఎట్టి పరిస్థితుల్లోనూ వదలకుండా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

# రాజ్యాంగ విలువలు బీజేపీ కాలరాస్తుంది

### నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ వొడితల ప్రణవ్.




**జమ్మికుంట, ఏప్రిల్24 ( ప్రజాజ్యోతి ):** బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని అవహేళన చేస్తూ,రాజ్యాంగ విలువలను కాలరాస్తుందని హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ఇంచార్జి ప్రణవ్ అన్నారు. జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ఆబాది జమ్మికుంటలో గల 13,14 వార్డుల్లో రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర కార్యక్రమాన్ని వీధి,వీధిలా నిర్వహించారు. రాజ్యాంగం అంటే దేశ ప్రజాస్వామ్యానికి పునాది అని,అలాంటి రాజ్యాంగాన్ని బీజేపీ ప్రభుత్వం అవమానపరుస్తూ,రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ ను పార్లమెంట్ సాక్షిగా అవమానపరిచారని వెంటనే కేంద్ర హోం మంత్రి అమిత్ షా క్షమాపణ చెప్పి,రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు...కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ రిజర్వేషన్ తీర్మానం చేసినట్లు,బీజేపీ పాలిస్తున్న రాష్ట్రాల్లో ఎస్సీ రిజర్వేషన్ తీర్మానం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జమ్మికుంట మండల నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వడగండ్ల వానకు నష్టపోయిన పంటకు ప్రభుత్వం వెంటనే నష్ట పరిహారం అందించాలి

**-బిఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు**



**కోనరావుపేట: ఏప్రిల్.24(ప్రజా జ్యోతి):** మండలంలోని ఎగ్లాస్పూర్ గ్రామంలో ఇటీవల వడగండ్ల వానకు తీవ్రంగా పంట నష్టపోయిన రైతన్నలకు వెంటనే నష్ట పరిహారం అందించాలని బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పంట నష్టపోయిన వేములవాడ రాములు, పసుల జాను, మంగళి కొండయ్య రైతన్నల పొలాలను ఆయన పరిశీలించారు. వెంటనే ప్రభుత్వం స్పందించి వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. వారి వెంట సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి, మండల అధ్యక్షుడు మల్యాల దేవయ్య, సింగిల్ విండో ఛైర్మెన్లు బండ నర్సయ్య, రామ్మోహన్ రావు, డైరెక్టర్ పొట్లపల్లి సత్యనారాయణ రావు మాజీ సర్పంచులు కేందే గంగాధర్, వంశీ కృష్ణ, గోపు పరశు రాములు, నాయకులు సిద్ధంశెట్టి శ్రీనివాస్ గుప్తా మల్లేశం నరసయ్య, దేవయ్య, రవి, శివతేజ తదితరులు ఉన్నారు.

# భారతదేశం వైపు కన్నెత్తి చూడటానికే వెన్నులో వణుకు పుట్టేలా చర్యలు ఉండాలి

**-విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్**



**ధర్మపురి (ఏప్రిల్ 24)ప్రజా జ్యోతి :** :జమ్ము కాశ్మీర్ లోని అనంత్ నాగ్ జిల్లాలోని పహల్గం లోని బైసారన్ లోయలో పాకిస్థాన్ ఉగ్రవాద ప్రేరేపిత సంస్థ ది రెసిస్టెన్స్ ఫ్రంట్ అనే ఉగ్రవాద ముష్కరులు జరిపిన దాడిలో 28మంది మృతి చెందగా,20 మంది తీవ్రంగా గాయపడగా అట్టి సంఘటనకు నిరసనగా జగిత్యాల జిల్లా ధర్మపురి పట్టణంలోని స్థానిక నంది విగ్రహం వద్ద మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన సంతాప కార్యక్రమంలో ప్రభుత్వ విప్-ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జమ్ము కాశ్మీర్ లోని అనంత్ నాగ్ జిల్లాలోని పహల్గం లోని బైసారన్ లోయలో పాకిస్థాన్ ఉగ్రవాద ముష్కరులు జరిపిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని,ఇలాంటి ఘటనలు జరగకుండా కేంద్ర ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకోవాలని,భారతదేశం వైపు కన్నెత్తి చూడటానికే బయపడే విదంగా అట్టి చర్యలు ఉండాలని,చనిపోయిన మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నామని,ఇట్టి చర్యకు రాజకీయాలకు అతీతంగా కేంద్ర ప్రభుత్వానికి మేము అన్ని విధాలుగా అండగా ఉంటామని,పాకిస్థాన్ పైన కేంద్ర ప్రభుత్వం తీసుకున్న కొన్ని చర్యలను విధించిన ఆంక్షలను మేము హర్షిస్తున్నామని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మామిడి వ్యాపారుల మోసాలను అరికట్టాలి

**- కొరవడిన మార్కెట్ అధికారుల పర్యవేక్షణ -ట్రేడింగ్ నిబంధనలు పాటించకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు**



**జగిత్యాల టౌన్,ఏప్రిల్24, (ప్రజాజ్యోతి):** జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో గురువారం మాజీ మంత్రి వర్యులు విలేకరుల సమావేశం. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ జగిత్యాల జిల్లాలో వరి సాగుతో పాటు మామిడి, ఉద్యాన వన పంటలు పెద్ద ఎత్తున సాగు చేస్తున్నారు.మామిడి విక్రయాల కోసం 2008-09 లో చల్ గల్ లోని 25 ఎకరాలు మామిడి మార్కెట్ కోసం కేటాయించినం.మామిడి మార్కెట్ తో ట్రేడర్లతో పాటు రైతులకు, కూలీలకు ఉపాధి కల్పించేవిధంగా మార్కెట్ ఏర్పాటు చేసినం.మామిడి రైతులు దిగుబడి తగ్గడంతో పాటు ట్రేడర్లు ట్రేడింగ్ నిబంధనలు పాటించకపోవడంతో రైతులు తీవ్రం గా ఇబ్బందులు పడుతున్నారు.మామిడిలో నాణ్యత లోపిస్తుంది అని 5 శాతం సూట్ తీస్తున్నారు.సూట్ తీసిన తర్వాత నాణ్యత నెపం తో మళ్ళీ గ్రేడింగ్ చేయడంతో రైతులు నష్టపోతున్నారు.వేలం పద్ధతి తో మార్కెటింగ్ శాఖ పర్యవేక్షణలో వేలం వేయకపోవడంతో వేలం నామ మాత్రమే అయింది.మార్కెట్ అధికారుల పర్యవేక్షణ కొరవడింది.అధికారికంగా కమిషన్ 4 శాతం.. అని పేర్కొంటూ, 10 శాతం దాకా విధిస్తున్నారు.మార్కెటింగ్ శాఖ లోపంతో రైతులు దోపిడికి గురి అవుతున్నారు.కేవలం ట్రేడర్లు వేలంలో పాల్గొంటే అది వేలమే కాదు.మార్కెటింగ్ శాఖ అధికారి పర్యవేక్షణలో జరిగితేనే వేలం.మామిడి మార్కెట్లో జరిగే అవకతవకలకు మార్కెటింగ్ అధికారులదే బాధ్యత.మామిడి మార్కెట్ లక్ష్యం నీరుగారకుండా రైతులకు అండగా నిలవాలి.మార్కెట్ లోని కూలీలకు మౌలిక వసతులు కల్పించాల్సిన బాధ్య త మార్కెటింగ్ శాఖా తీసుకోవాలి.మామిడి మార్కెట్ లోని కులీలకు వసతులు కల్పించడంలో కార్మిక శాఖ కూడా చొరవ తీసుకోవాలి.వ్యవసాయ మార్కెట్ లో వెవింగ్ బ్రిడ్జి ఉన్నప్పటికీ మామిడి రైతులు బయటకు వెళ్లాల్సి రావడం తో రైతుల పై భారం పడుతోంది.వేలంలో ట్రేడర్లు అందరూ పాల్గొనాలి.వేలం ద్వారా మాత్రమే మామిడి కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.నాగపూర్ మార్కెట్ లో మామిడి కాయల ధర మార్కెట్ లో బోర్డు ఏర్పాటు చేయాలి.గతంలో అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఎటువంటి మార్పు లేకపోవడం తో కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళాను.ఇప్పటికే రైతులు ప్రకృతి వైపరీత్యాలతో నష్టపోతున్నారు.పంటలకు మద్దతు ధర కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉంది.ఉద్యాన వన పంటలకు మద్దతు ధర లేకపోవడం తో రైతులు దోపిడికి గురికాకుండా అండగా నిలవాలి.మార్కెటింగ్ పర్యవేక్షణలో కొనసాగాల్సిన ట్రేడింగ్ ట్రేడర్ ఆధ్వర్యంలో జరుగుతోంది.మార్కెటింగ్ శాఖ ఆదాయం నష్టపోవడంతో పాటు, రైతులు పదింతలు నష్టపోతున్నారు.జిల్లా అధికారులు తరచూ మామిడి మార్కెట్ ను సందర్శించాలి.మార్కెటింగ్ శాఖలో నిబంధనలు పాటించేలా రెవెన్యూ అధికారిని నియమించాలని, బాధ్యుల పై చర్యలు చేపట్టాలని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా, స్వయంగా పరిశీలించి,చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని జీవన్ రెడ్డి తెలిపారు.

# కోతుల దాడిలో రైతుకు గాయాలు

**కోనరావుపేట:ఏప్రిల్.24(ప్రజాజ్యోతి):** మండలం లోని కనగర్తి గ్రామానికి చెందిన రైతుపై కోతులుదాడి చేశాయి. గ్రామానికి చెందిన పుట్ట రాజారాంరెడ్డి అనే రైతువ్యవసాయ క్షేత్రం వద్ద కూరగాయలు సాగు చేస్తున్నాడు. గురువారంఉదయం ఒక్కసారిగా వందలాది కోతులు పంటపై దాడి చేయడంతోవీటిని వెళ్లగొట్టేందుకుప్రయత్నించగామూడుకోతులురైతు దాడికిపాల్పడ్డాయి.కోత ులదాడిలోగాయపడినరైతుకోనరావుపేటలోనిప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి వెళ్లి చికిత్స చేయించుకుంటునాడు.

# న్యాయవాదుల విధులు బహిష్కరణ

**ధర్మపురి (ఏప్రిల్ 24)ప్రజా జ్యోతి :** జమ్మూ కాశ్మీర్లోని పహల్గామ్ గ్రామంలో మన భారతీయ పౌరుల పైన అమానుషంగా దాడి చేసి అనేకమంది మరణాలకి కారణమైన ముష్కరుల దుశ్చర్యలను ఖండిస్తూ జగిత్యాల జిల్లా ధర్మపురి కోర్టులో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బాధిత కుటుంబాలకు సంఘీభావం తెలియజేస్తు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కోర్టు విధులను రెండు రోజులు పాటు బహిష్కరించాలని న్యాయవాదుల కార్యవర్గం ఏకగ్రీవంగా తీర్మానించడం జరిగింది. బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చనిపోయిన వారిఆత్మలకుశాంతిచేకురాలని,రెండునిమిషాలపాటుమౌనంపాటించడమై నది.అధ్యక్షులు అలుక వినోద్ కుమార్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ముష్కరుల దుశ్చర్యలను తీవ్రంగా ఖండించారు.ఈ నిరసన కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మామిడాల శ్రీకాంత్ కుమార్,ఉపాధ్యక్షులు బందెల రమేష్, సీనియర్ న్యాయవాదులు రౌతు రాజేష్,అప్పల నిరంజన్, ఏ జి పి ఇమ్మడి శ్రీనివాస్, కీర్తి ఇతర న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

# ఉగ్రదాడికి నిరసనగా కొవ్వొత్తుల ర్యాలీ



**జమ్మికుంట, ఏప్రిల్24 ( ప్రజాజ్యోతి ):** జమ్మూ కాశ్మీర్లో జరిగిన ఉగ్రవాదుల దాడి కి నిరసనగా జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తా నుండి ఫ్లైఓవర్ వరకు శాంతియుత కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. జమ్మికుంట లోని అన్ని ప్రజా సంఘాలు డాక్టర్లు ప్రైవేటు టీచర్లు ఈ శాంతి ర్యాలీలో పాల్గొన్నారు.. వారు మాట్లాడుతూ.. జమ్ము కశ్మీర్? పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిని పిరికిపంద చర్యగా అభివర్ణించారు. ఈ దాడితో భారత దేశం అంతా ఒక్కసారిగా ఉలిక్కి పడిందన్నారు.. పహల్గాం సమీపంలోని బైసరన్ లోయలో ఉగ్రవాదులు పర్యాటకులపై పాశవికంగా దాడి చేశారు. తీవ్ర దిగ్భ్రాంతికి లోనవుతు ఉగ్రదాడిలో మరణించిన వారికి సంతాపం తెలిపారు.

# స్వామి వారిని దర్శించుకున్న జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి





**ధర్మపురి (ఏప్రిల్24)ప్రజా జ్యోతి :** గురువారం రోజు జగిత్యాల జిల్లా ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానమునకు జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకున్నారు.వీరికి దేవస్థానం పక్షాన మేల తాళాలతో స్వాగతం పలికిన పిదప దేవస్థానం వేద పండితులు అర్చకులు ఆశీర్వచనం ఇచ్చినారు.తదుపరి స్వామి వారి శేష వస్త్రం, ప్రసాదం చిత్రపటంను దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ జక్కు రవీందర్ అందజేసి సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో దేవస్థానం కార్య నిర్వహణ అధికారి సంకటాల శ్రీనివాస్, ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ జక్కు రవీందర్, దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ సభ్యులు బొల్లారం పోచయ్య,కొమురవెల్లి పవన్ కుమార్, మందుల మల్లేష్,రాపర్తి సాయికిరణ్ దేవస్థానం సూపరిడెంట్ కిరణ్,దేవస్థానం వేద పండితులు బొజ్జ రమేష్ శర్మ, ముఖ్య అర్చకులు చిలకముక్కు రమణయ్య, దేవస్థానం సీనియర్ అసిస్టెంట్ అల్వాల శ్రీనివాస్, అర్చకులు నంబి నరసింహమూర్తి,సిబ్బంది అర్చకులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ కళాశాలలకు దీటుగా ప్రభుత్వ కళాశాలలో విద్యను అభ్యసించి విజయ కేతనం ఎగుర వేసిన విద్యార్థులు

**-లక్షలు పోసి ప్రైవేట్ కళాశాలలో చదవకుండా ప్రభుత్వ కళాశాలలో చదివి ర్యాంకులు పొందిన విద్యార్థులు**

**-అభినందించిన పదవ తరగతి వరకు చదువు చెప్పిన గురువులు**

**జగిత్యాలటౌన్,ఏప్రిల్24, ప్రజాజ్యోతిః**
ఏప్రిల్ 22 మంగళవారం రోజున ప్రకటించిన ఇంటర్ ఫలితాల్లో జగిత్యాల జిల్లా మండలం లోని తాటిపల్లి గ్రామం విద్యార్థుల విజయకేతనం ఎగుర వేశారు వివర్లోకి వెళ్లితేజగిత్యాల రూరల్ మండలం తాటిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో పదవ తరగతి పూర్తి చేసుకుని ఇంటర్మీడియట్ అడ్మిషన్ కొరకు పలు రకాల పోటీ పరీక్షల్లో మంచి ర్యాంకులు సాధించి ఈ మంగళవారం నాడు ప్రకటించిన ఫలితాలలో మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు . జగిత్యాలకు అతి దగ్గరలో ఉన్న లక్ష్మీపూర్ గ్రామంలో ఉన్నటువంటి మహాత్మా జ్యోతిబా పూలే కళాశాలలో సీటు సాధించి ఇంటర్మీడియట్ ఎంపీసీ సెకండ్ ఇయర్ పూర్తి చేసిన పొడేటి హంసిక 778 మార్కులతో ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించింది. అదేవిధంగా ఇదే కాలేజీలో ఇంటర్మీడియట్ ఎంపీసీ మొదటి సంవత్సరం లో మంచి మార్కులు సాధించిన విద్యార్థినిలు నీరటి అక్షిత 435 మార్కులు, డి. గగన 425 మార్కులు, టక్కూరి శ్రీ దీక్షిత 415 మార్కులు, లంక దాసరి అమూల్య 390 మార్కులు సాధించారు. అదేవిధంగా మల్యాల మండలం తాటిపల్లి రెసిడెన్షియల్ కళాశాలలో ఇంటర్మీడియట్ బైపిసి రెండవ సంవత్సరం పూర్తి చేసుకొని పారకొండ అక్షయ 936 మార్కులు సాధించింది.

అదేవిధంగా రాజన్న సిరిసిల్ల జిల్లాలోని నేరెళ్ల లో గల రెసిడెన్షియల్ కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం లో బైపిసి చదివి ఆకుల సుజాత 427 మార్కులు సాధించింది. అదేవిధంగా మోడల్ కాలేజ్ కండ్లపల్లి లో ఇంటర్మీడియట్ సిఇసి మొదటి సంవత్సరం చదివి బాదినేని శరత్ మంచి మార్కులతో ఉత్తీర్ణత చెందాడు. ఈ విధంగా ప్రైవేట్ కళాశాలలో లక్షలు లక్షలు పోసి చదవకుండా, ప్రభుత్వ కళాశాలలో ప్రవేశ పోటీ పరీక్షల్లో మంచి ర్యాంక్ సాధించి, ప్రభుత్వ కళాశాలలో సీటు సాధించి , ఎలాంటి ఒత్తిడి లేకుండా, ఆరోగ్యకరమైన వాతావరణంలో, రుచికరమైన భోజనం చేస్తూ, నిష్ణాతులైన అధ్యాపకుల సమక్షంలో, చక్కని నడవడికతో, పట్టుదలతో చదివి మంచి మార్కులు సాధించిన విద్యార్థినీ విద్యార్థులను తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు మరియు వారికి పదవ తరగతి వరకు చదువు నేర్పిన ఉపాధ్యాయులు ఎంతగానో మెచ్చుకున్నారు. వారి భవిష్యత్తు బాగుండాలని, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆ భగవంతుని మనసారా కోరుకున్నారు. అందుకే పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకే పంపి వారి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేయడానికి సహకరించాలని తాటి పెల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయుడు కూరగాయల చంద్రశేఖర్ కోరారు.

# కాశ్మీర్ పర్యాటకులపై ఉగ్రవాదుల దాడి అమానుషం

**- ఉగ్రదాడిని ఖండిస్తూ కోరుట్ల ముస్లిం ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ**







**కోరుట్ల ఏప్రిల్ 24 ప్రజాజ్యోతి ప్రతినిధిః**
కాశ్మీర్ లోని పహల్గాంలో యాత్రికు ల పై ఉగ్రవాదులు దాడి చేసి చంపడాన్ని కోరుట్ల ముస్లిం లు తీవ్రంగా ఖండించారు. దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ముస్లిం నాయకులు మాట్లాడుతూ జమ్మూ కాశ్మీర్ లో పర్యటించడానికి వెళ్లిన సందర్శకులని ఉగ్రవాదులు కాల్చి చంపిన ఘటన యావత్ ప్రజల్ని కలచివేసిందని ఇది హేయమైన చర్య అన్నారు. మానవత్వం ఉన్న ప్రతి ఒక్కరూ ఈ చర్యలను ఖండించాలని పిలుపు నిచ్చారు. ఈ మొత్తం ఘటనపై సమగ్రమైన విచారణ చేయడం ద్వారా వాస్తవాలు ప్రజల ముందు పెట్టాలని అన్నారు. దోషులు ఎంతటి వారైనా కఠినంగా శిక్షించడం ద్వారా కాశ్మీర్ లో శాంతియుత వాతావరణాన్ని నెలకొల్పాలని కోరారు. కాశ్మీర్ ఉగ్రవాదుల దాడిని ఆసరాగా చేసుకొని దేశంలో మత విద్వేషాలను సృష్టించే శక్తుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఇలాంటి చర్యలు పునరావృత్తం కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కేంద్రాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ రిపోర్టర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు అన్వర్ సిద్ధికి,ముక్రం బైగ్,జమీల్,నయీమ్,ఫహీం,వసీంఏ.ఆర్.అక్బర్,సోగ్రాభి,రఫీ,నం జాముద్దీన్,నజీబ్,ఖయ్యూంయూత్నాయకులుఅతిక్,అమెర్,అస్లా ం,తలహా,అస్లాం,జాకీ,అక్రమ్,ఇంతియాజ్కోరుట్ల ముస్లిం మత పెద్దలు యూత్ నాయకులు తదితరులు పాల్గొనడం జరిగింది.



# నీటి ఎద్దడి నివారణకు తగు జాగ్రత్తలు తీసుకోవాలి

**-జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య**

**కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి ఏప్రిల్ 24ః**
నీటి ఎద్దడి నివారణకు సెక్రెటరీ తగు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య సూచించారు కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో గల మండల పరిషత్ కార్యాలయంలో గ్రామ సెక్రెటరీ వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు నీటి ఎద్దడి గురించి అడిగి తెలుసుకున్నారు



గంగారం గ్రామంలో గల బావి పూడికతీత కూనారం గ్రామంలో బోర్ వేసే స్థలాన్ని ఆయన అధికారులతో కలిసి పరిశీలించారు జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవ వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పూర్ణచందర్రావు ఎంపీఓ మహమ్మద్ హరి పు హుస్సేన్మిషన్ భగీరథ ఆర్డబ్ల్యూఎస్ ఏ ఈ కోర్నెల్ గ్రిడ్ ఏఈ కళ్యాణ్ సూపర్ డెంట్ శ్రీధర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సమస్య వస్తే పరిష్కారం దిశగా ఆలోచించాలి తప్ప మానసిక వేదనకు గురి కాకూడదు

**పోలీస్ సిబ్బంది,అదికారులకు వ్యక్తిగత, మానసిక, శాఖపరమైన సమస్య వుంటే నాకు తెలియజేయండి**

**మానసిక ఒత్తిడిని ఎదుర్కొనే నైపుణ్యాలపై పోలీసులకు అవగాహన శిబిరం.**

**జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్**

జగిత్యాల క్రైమ్,ఏప్రిల్ 24, (ప్రజాజ్యోతి):




వృత్తిపరంగా అత్యధిక ఒత్తిడి ఎదుర్కొనే రంగాలలో ఒకటి పోలీస్ శాఖ. ప్రజల రక్షణలో 24%ఇ%7 విధులు నిర్వహించే పోలీసులు, నిత్యం ఒత్తిడులు, ప్రమాదాలు, సామాజిక ఒత్తిడి, కుటుంబాలకు దూరంగా గడపడం వంటి అనేక మానసిక సవాళ్లను ఎదుర్కొంటున్నారు. దీని ప్రభావంగా డిప్రెషన్, ఆత్మహత్యా భావనలు వంటి మానసిక సమస్యలు వారికి ఎదురవుతున్నాయి వాటి నివారణ గురించి, వారి మానసిక ఆరోగ్యం కాపాడటం అనేది తక్షణ అవశ్యకతగా గుర్తించి రాష్ట్ర డిజిపి జితేందర్ ఐపిఎస్ ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ ప్రదాన కార్యాలయం లో ప్రఖ్యాత మానసిక నిపుణులు డాక్టర్ అశోక్ కుమార్ చే మానసిక ఆరోగ్య అవగాహన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమ%శీ% లో జిల్లా ఎస్పి అశోక్ కుమార్ ఐపిఎస్, జిల్లా పోలీస్ అదికారులు ,సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ మానసిక నిపుణుడు డాక్టర్ అశోక్ కుమార్ పోలీసు అధికారులు,సిబ్బంది ఎదుర్కొంటున్న వివిధ మానసిక ఒత్తిడుల పై సమగ్ర అవగాహన ఇచ్చారు. ముఖ్యంగా, నిరంతర ఒత్తిడిలో విధులు నిర్వహించే పోలీస్ సిబ్బందికి ఎలాంటి మానసిక సమస్యలు ఎదురవుతాయో, వాటిని ఎలా గుర్తించాలో, మరియు వాటిని పరిష్కరించుకునే మార్గాల, ఒత్తిడి నిర్వహణ, మానసిక స్థైర్యం, ఆత్మవిశ్వాసం పెంపు, మరియు కుటుంబ, వ్యక్తిగత జీవితానికి సమతుల్యత,ఫైన్షియల్ మేనేజ్మెంట్ వంటి పలు అంశాల పై అవగాహన, పలు సూచనలు అందించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ మానసిక ఆరోగ్యం అనేది శారీరక ఆరోగ్యంతో సమానమైనదే. ముఖ్యంగా పోలీసుల వంటి బాధ్యతాయుతమైన ఉద్యోగాల్లో ఉండే వ్యక్తులు తమ మానసిక స్థితిని అర్థం చేసుకోవడం, అవసరమైన సమయంలో సహాయం తీసుకోవడం అత్యంత అవసరం అన్నారు. సమస్య వస్తే పరిష్కారం దిశగా ఆలోచించాలి తప్ప మానసిక వేదనకు గురికాకూడదుఅని సమస్య గురించి కుటుంబ సభ్యులతో, స్నేహితులతో గాని బంధువులకు తెలుపడం వల్ల అట్టి సమస్యకు పరిష్కారం దొరికే అవకాశం ఉంటుందని అన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో క్షేత్రస్థాయిలో పని చేసే పోలీస్ సిబ్బంది పాత్ర కీలకం అట్టి సిబ్బంది సంక్షేమానికి పోలీస్ శాఖ కట్టుబడి ఉందని తెలిపారు. పోలీస్ సిబ్బందికి శాఖపరమైన, వ్యక్తిగత సమస్య వుంటే నా దృష్టి కి తీసుకరవలని ఆయా సమస్యల పరిష్కరనికి కృషి చేయడం జరుగుతుందన్నారు. మీ భద్రత ,ఆరోగ్యం మాకు ముఖ్యమైనవి అని సిబ్బందికి భరోసా కల్పించారు. ఇటువంటి కార్యక్రమాలు తరచూ నిర్వహించి సిబ్బందికి మానసిక ఉపశమనం కలిగించేందుకు కట్టుబడి ఉన్నాము అన్నారు. ఈ అవగాహన కార్యక్రమానికి సహకరించి జిల్లా పోలీసులకు విలువేనా సూచనలు చేసిన రాష్ట్ర ఆత్మహత్యలు నివారణ సంస్థ ఛైర్మన్ , సభ్యులకు జిల్లా పోలీస్ శాఖ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా మానసిక ఒత్తిడిని జయించడానికి మరియు ఆత్మహత్యల నివారణ గురించి చేయవలసిన సలహాలు సూచనలను గురించి సూచించే బ్రోచర్ను జిల్లా ఎస్పీ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి భీమ్ రావు ,డిఎస్పి రఘు చంధర్ , రిజర్వ ఇన్స్పెక్టర్ లు కిరణ్ కుమార్,వేణు,ఇన్స్పెక్టర్ వేణుగోపాల్, కృష్ణారెడ్డి శ్రీనివాస్ శ్రీధర్ రఫీక్ ఖాన్ ఎస్.ఐ లు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# “పహల్గామ్ ఉగ్రదాడులకు ఖబర్దార్

**జగిత్యాల ఏప్రిల్ 24 ప్రజా జ్యోతి:**
“ఖబడ్దార్ పాకీస్తాన్ ముష్కరులారా !ఓరీ పాకిస్తాన్ తురుష్కుల్లారా ! భారతదేశమంటే బలహీనదేశమనుకున్నారా ! భారతదేశమంటే భాగ్యదేశమురా !పాడిపంటలకు పసిడి సిరులకు,దాతృత్వమునకు నేతృత్వమునకు పెట్టనికోటరా !వేదాలు, శాస్త్రాలు, ఇతిహాసాలు, పురాణాలు,అన్నిటిలో కూడా శాంతి మంత్రం పటించే దేశమురా !“క్షమయా ధరిత్రి “అని మా దేశ బిరుదురా !శరణువేడితే శతృవుకైననూ ఆశ్రయమిచ్చి అక్కున చేర్చుకునే “మాతృమూర్తిరా! వలసవాదులకు కూడా అలసట లేకుండా సేద తీర్చి సోదరత్వమును ప్రతిబింబింప జేసే చల్లని తల్లిరా! భారతదేశ అందాలకు , పకృతి చల్లదనాలకు ఆలవాలమైన భరతమాత నుదుటి సిందూరమైన కాశ్మీరాన్ని ఖతం చేద్దామనుకుంటున్నారా!ప్రపంచ దేశాలన్నీ భారతదేశ కీర్తి ప్రతిష్టలను వేనోళ్ళ కొనియాడితే,మీరు మాత్రం వీలు దొరికినప్పుడల్లా విషం చిమ్ముతున్నరా!ఏం తప్పు చేసారని అభమూ శుభమూ తెలియని అమాయక పర్యాటకులను కాల్చి చంపుతారారా!కాళ్లకు పారాణి కూడా ఆరని నవ దంపతులు హానీమూన్ అని వస్తే భార్య ఎదుటే భర్తను అతి కిరాతకంగా బుల్లెట్లకు బలిచేస్తారా! మతం అడిగి మారణ హెూమం చేస్తారా!శిఖండిలా “సైన్యం దుస్తులు ధరించి ధగా చేస్తారారా! వినపడలేదారా భర్తలను కళ్లెదుటే పోగొట్టుకున్న భార్యల ఆర్తనాదాలు!కనపడలేదారా తూటాలు శరీరంలో గ్రుచ్చుకొని రక్తం ఏరులై పారుతూ విలవిలలాడుతున్న క్షతగాత్రులు!మా భారత మాత ఓర్పును చూసి అసమర్థతగా భావిస్తున్నారా! గుర్తులేదురా మాతృదేశ సంపదను దోచుకునేందుకు వచ్చిన ఆంగ్లేయులను అంతమొందించింది. భారత దేశాన్ని స్వాధీనం చేసుకుంటామని విర్రవీగిన వివిధ దేశాధినేతలను మట్టి కరిపించిన భారత హైందవ వీర సింహాల గాథలను వినలేదురా! ఎవడ్రా! మీకు చెప్పింది ఒక మనిషిని నిర్దాక్షిణ్యంగా ఊచకోత కోయమని!ఏ మతమురా! నీకు చెప్పింది ఒక దేశమును నిర్మాణుష్యము చేయుమని!హిందూ ముస్లీం బాయ్ బాయ్ అన్న నినాదమేమాయెరా!ప్రపంచ ప్రజలంతా సోదర భావంతో మెలిగితే ఎక్కడివిరా మనకు కష్టాలు కన్నీళ్లు!ఎవడ్రా! మీకు శిక్షణ ఇచ్చింది అమాయక



ప్రజలను మానవ బాంబులతో అమానుషంగాపేల్చి వేయమని!ఎవడ్రా! ేవాలయాల్లో,హెూటల్లలో బాంబులుపెట్టి మారణహెూమం చేయుమని చెప్పింది!ఎందుకురా మా దేశంపై మీకంత ద్వేషం?ఎందుకురా హిందువులపై అంత కాఠిన్యం!మాదేశ సౌభాగ్యాన్ని, ఐక్యతను చూడలేకపోతే, ఓర్వలేక పోతే మీ దేశానికి మీరు వెళ్ళండిరా!మీ మతం వేరు,మీ అభిమతం వేరు,మీ జెండా వేరు ,మీ అజండా వేరు, లేకపోతే భారతదేశ ప్రజలంతా ఒకేసారి ఓం ఓం ఓం అంటే ఆ శబ్ద తరంగాలకే పెను తుఫానుకు గడ్డిపోచలా ఎగిరిపోతారా!ఎన్నటికీ మీ కలలు కల్లలే అగునురా!ఎందుకంటే అక్కడ ఉన్నవారు భరతమాత ఆశీస్సులతో, భారతదేశ ప్రజల అనురాగాల,ఆత్మీయతలతో ,భారతదేశ సింహాసనం మీద కూర్చుండబెట్టుకున్న హైందవ సింహాలు నరేంద్ర మోడీ,రాజనాథ్ సింగ్,అమీత్షా, యోగీ ఇత్యాది భారత మాత ముద్దు బిడ్డలుండంగా గరక పోచను కూడా కదుపలేరురా! డాక్టర్ గుండి శ్రీనివాస్ శర్మ.ధర్మపురి, జగిత్యాల జిల్లా

# మాదకద్రవ్యాల నివారణలో యువత భాగస్వాములు కావాలి

**ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని జీవితంలో ముందుకు సాగాలి.**

**జిల్లా పోలీసు శాఖ, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహన కార్యక్రమం**

**జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్ జగిత్యాల**



**క్రైమ్,ఏప్రిల్ 24, (ప్రజాజ్యోతి):**
మాదకద్రవ్యాల వినియోగం సమాజాన్ని హింస, అనారోగ్యం, నైతిక విలువల పతనం వంటి అనేక దుష్ప్రభావాల వైపు నడిపిస్తోందని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్ అన్నారు. జిల్లా వ్యాప్తంగా మాదకద్రవ్యాల వినియోగం వలన కలిగే పరిణామాల పై అవగాహన చేయడంతో పాటు వినియోగించడం వల్ల కలిగే నష్టలపై యువతకు, పాఠశాల, కళాశాల విద్యార్థులకు దిశా నిర్దేశం చేసే కార్యక్రమం లో బాగంగా ఈ రోజు పొలస వ్యవసాయ కళాశాలలో జిల్లా పోలీసు శాఖ, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి జిల్లా ఎస్పీ ముఖ్యఅతిథిగా హాజరు కావడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సమాజం నుంచి యువత మంచిని మాత్రమే నేర్చుకోవాలని చెడు వ్యసనాలు, అలవాట్లపై, ఆకర్షితులై జీవితాలు నాశనం చేసుకోకూడదని విద్యార్థి దశ నుండే మన ఆలోచనలు ఉన్నత స్థాయిలో ఉండాలని అలాంటి ఆలోచన వల్లే మనం జీవితంలో అనుకున్నా స్థాయిలో రాణించగలుగుతామని అన్నారు. ప్రస్తుత ఆధునిక సాంకేతిక యుగంలో యువత పోటీ తత్వంతో ఉండాలని నేటి యువత పైన దేశ అభివృద్ధి ఆధారపడి వుంటుంది అని అన్నారు. యువత విద్యార్థులు మాదకద్రవ్యాలకు పూర్తిస్థాయిలో దూరంగా ఉండాలని వాటికి బానిస కావడం ద్వారా అనుకోకుండా క్రైమ్ చేసే అవకాశం ఉంది అని అన్నారు. ఏదైనా క్రైం చేసినట్లయితే ఎలాంటి ఉద్యోగం కూడా రాదని నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకోట్రాఫిక్ సబ్ స్టాన్స్ యాక్ట్ ప్రకారం శిక్షార్హులు అవుతారని అన్నారు. డ్రగ్స్, మత్తు పదార్థాలు, గంజాయి గురించి న సమాచారం తెలిస్తే స్థానిక పోలీసులకు గాని, డయల్ -100కు ఫోన్ చేసి సమాచారం అందించాలని అన్నారు.జిల్లాలో డ్రగ్స్ రహిత వాతావరణ నెలకొల్పేందుకు ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందిని డ్రగ్స్, గంజాయి రహిత జిల్లాలుగా మార్చడం జరుగుతుందని అన్నారు.అనంతరం తెలంగాణ యాంటీ నార్కోటిక్ బ్యూరో ఆధ్వర్యంలో ముద్రించిన ప్రచారం పోస్టర్లను ఆవిష్కరించారు. అవగాహనా సమావేశం అనంతరం, డ్రగ్స్, మత్తు పదార్థాలకు ఆకర్షితులవుతున్న యువతను జాగృతం చేయడానికి గాను రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన షార్ట్ ఫిల్మ్ ను ఎస్పి విద్యార్థులతో కలిసి తిలకించారు.



# ప్రభుత్వ పాఠశాల లో నాణ్యమైన విద్య

**పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ**

**జగిత్యాల,ఏప్రిల్ 24, (ప్రజాజ్యోతి):**ప్రభుత్వ పాఠశాలలలో నే నాణ్యమైన విద్య అందుతుందని పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయిని పెల్లి ఆనంద్ రావు యల్ల అమర్నాథ్ రెడ్డి అన్నారు ఎంపీపీ ఎస్ పోరుమల్ల మండల మేడిపల్లి పాఠశాల వార్షికోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాలలో నర్సరీ ఎల్కేజి యూకేజీ ప్రారంభమ వుతాయని వారన్నారు విద్యార్థులందరని ప్రభుత్వ పాఠశాలలో చేరిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేందర్ మాజీ సర్పంచ్ తిరుపతిరెడ్డి మాజీ సింగిల్ విండో చైర్మన్ భూమ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ వినోద్ అమ్మ దర్శ పాఠశాల చైర్మన్ లక్ష్మి మండల విద్యాధికారి లక్ష్మి నరసయ్య కాంప్లెక్స్ హెడ్మాస్టర్ అష్జద్ జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు మల్లారెడ్డి రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి రాష్ట్ర కార్యదర్శి రాజేందర్ రావు తదితరులు పాల్గొన్నారు.







# సంస్థాగత నిర్మాణంపై కాంగ్రెస్ దృష్టి

**పెద్దపల్లి ఏప్రిల్ 24:**
రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు అధిష్టానం చర్యలు చేపట్టింది. రాష్ట్రంలో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలును ప్రజల్లోకి బలంగా తీసుకవెళ్ళాలని భావిస్తోంది. జూన్, జూలై మాసాల్లో జరగనున్న స్థానిక సంస్థల ఎన్ని కలకు పార్టీని గుజరాత్ మోడల్‌లో సంస్థాగతంగా మరింత బలోపేతం చేసేందుకు అధిష్టానం చర్యలు చేపట్టింది. సంస్థాగత నిర్మాణం బలంగా ఉంటే పార్టీకి డోకా ఉండదని భావిస్తున్న పార్టీ పెద్దలు ఆ దిశగా అడుగులు వేస్తున్నారు. మే 20వ తేదీ నాటికి డీసీసీ అధ్యక్షులు, మే నెలాఖరు వరకు గ్రామ, మండల, బ్లాక్ కాంగ్రెస్ కమిటీల నియామకాలు పూర్తి చేసేందుకు జిల్లాకు ఇద్దరు పీసీసీ అధ్యక్షులను నియమించారు. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇన్‌చార్జీగా మీనాక్షి నటరాజన్ నియమితులైన నాటి నుంచి రాష్ట్రంలో ప్రభుత్వ పని తీరు, పార్టీ పరిస్థితిపై అధ్యయనం చేశారు. ఒక నివేదికను పార్టీ అధిష్టానానికి అందించిన నటరాజన్ పార్టీ బలోపేతంపై దృష్టి సారించారు. 2023 నవంబర్ నెలాఖరులో జరిగిన అసెంబ్లీ ఎన్ని కల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన విషయం తెలిసిందే. ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ పథకాలతో పాటు అనేక సంక్షేమ పథకాలను అమలుచేస్తామని హామీ ఇచ్చింది. అధికారంలోకి వచ్చిన తర్వాత గడిచిన 15 నెలల్లో ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్యశ్రీ సేవ లు 5 లక్షల నుంచి 10 లక్షలకు పెంచడం, ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, రేషన్ కార్డుల మంజూరు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, 500 రూపాయలకే వంట గ్యాస్ పంపిణీ, రైతుల రుణమాఫీ, రైతు భరోసా, తదితర పథకాలను అమలు చేస్తున్నది. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా ఉద్యోగాల భర్తీ, బీసీ కులగణన, ఎస్సీ వర్గీకరణ అమలు చేయ డంతో పాటు పలు అభివృద్ధి పనులు చేస్తున్నారు. ఇవన్నీ చేస్తున్నా ప్రజల నుంచి ఆశించిన మేరకు స్పం దన రావడం లేదని, ఇందుకు కారణం సంస్థాగత నిర్మాణం లేకపోవడమేనని గ్రహించారు. పార్టీ శ్రేణులు స్థానిక సంస్థల ఎన్నికలపైనే ఎవరికి వారుగా దృష్టి సారించారే తప్ప ప్రభుత్వపాలన తీరు గురించి ప్రజ లకు వివరించడం లేదు. ప్రతిపక్ష పార్టీల విమర్శలను తిప్పి కొట్టడంలో వెనుబడి ఉన్నారని గృహించారు. మూడేళ్ల క్రితం నియమించిన డీసీసీ అధ్యక్షులు, గ్రామ, మండల కమిటీల అ?ధ్యక్షులే ఉన్నారు. ఈ కమిటీలను నియమిస్తే పార్టీ బలోపేతం అవుతుందని అధిష్టానం భావించింది. పదిహేను రోజులుగా రాష్ట్ర పార్టీ వ్యవహారాల ఇన్‌చార్జీ మీనాక్షి నటరాజన్ పార్ల మెంట్ నియోజకవర్గ స్థాయి సమావేశాలు నిర్వహిస్తు న్నారు. పార్టీ ముఖ్యులతో సమావేశాలు నిర్వహిం చారు. గుజరాత్ మోడల్‌లో సంస్థాగత నిర్మాణం చేప ట్టాలని నిర్ణయించారు. క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతా నికి జిల్లాకు ఇద్దరు పరిశీలకులను నియమించారు. జిల్లా పరిశీలకులుగా సయ్యద్ అజ్మతుల్లా హుస్సేన్, సంగీతం శ్రీనివాస్‌ను నియమించారు.